Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Editor : Dama Vijaya Kumar | Volume : 6 | issue: 351 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :351 | సోమవారం 22 డిసెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

## ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



- ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ చీఫ్ మోహన్ భగవత్
- ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది.
- సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారు
- "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు
- కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుంది".

## వీబీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!



- నరేంద్ర మోదీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ముర్ము సంతకం
- దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది
- మోదీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది



## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచుని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన



## ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

- ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్
- ఇన్‌సైడ్ స్టోరీ ఇదేనా?
- హాట్ టాపిక్‌గా ప్రియాంకా గాంధీతో పీకే భేటీ
- నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపైనే ప్రధాన చర్చ
- ఇండియా కూటమిలో జన్ సురాజ్ చేరుతుందనే అంచనాలు

## అన్నదాతకు అండగా యాప్‌లు



ఒక్క క్లిక్‌తో సమస్త సమాచారం చేతిలోనే

రైతుల కోసం రూ.కోట్లు ఖర్చు చేసి యాప్‌లు నిర్వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

అందులో పాడి పశువుల పెంపకం, వినూత్న పంటల గురించి వివరణ

అవగాహన ఉంటే మంచి ఫలితాలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

కొత్త పుంతలు తొక్కుతున్న టెక్నాలజీని రైతులు అందుకోలేక పోతున్నారు. వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంతో ఏళ్లుగా అవస్థలు పడుతున్నారు. వారి కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేసి యాప్‌లు నిర్వహిస్తున్నాయి. ఫోన్‌లో ప్లేస్టోర్‌కు వెళ్లి క్లిక్ చేస్తే చాలు సమస్త సమాచారం చేతిలో ఉంచే యాప్‌లు ఎన్నో ఉన్నాయి. వాటిని వినియోగించుకుంటే మీ సాగు లాభదాయకమే. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పాడి పంటలు' యూట్యూబ్ ఛానల్ ఉంది. దీనిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వీడియోలు అప్‌లోడ్ చేస్తారు. ఇంక వ్యవసాయ, - మిగతా3లో

## టీడీపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీళ్లే

ప్రకటించిన సీఎం చంద్రబాబు

25 లోక్ సభ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులతో పాటు ప్రధాన కార్యదర్శులను అధిష్టానం

జిల్లా అధ్యక్షుల్లో బీసీ వర్గానికి చెందిన వారు 8 మంది, మైనార్టీ నుంచి ఒకరు, ఓసీ నుంచి 11 మంది, ఎస్సీ నుంచి నలుగురు, ఎస్టీ నుంచి ఒకరు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల జాబితాను ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఆదివారం ఖరారు చేశారు. వివిధ సామాజిక సమీకరణాలు, సామర్థ్యం, సీనియారిటీ, విధేయత, అనుభవం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఎంపిక చేశారు.

## మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు

- రాష్ట్ర బడ్జెట్‌ను మించడంపై మంత్రులు ఆందోళనం.. మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించింది
- ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయి
- ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైంది
- కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ



## యోగి ట్రీట్మెంట్ కావాలి

సత్యకుమార్ షాకింగ్ కామెంట్స్

తాను పుట్టినా, చనిపోయినా బీజేపీలోనే ఉంటా..

వైసీపీ రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ.. దానిని పూర్తిగా తొలగించాలి

తమ ప్రభుత్వంలో పిల్లలకు హెల్త్ డిజిటల్ రికార్డు మెయింటైన్ చేస్తున్నాం

సర్వే చేసి అవసరమైన వాళ్లకు ట్రీట్మెంట్ అందిస్తాం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కాకినాడ**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్లు ఏపీలో యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంట్ కావాలని చెప్పుకొచ్చారు. వైసీపీ రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ.. దానిని పూర్తిగా తొలగించాలని విమర్శించారు. రాజమండ్రి గోరక్షణపేట సెంటర్‌లో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ, భారీ బహిరంగ సభ ఆదివారం జరిగింది. ఈ సభలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, - మిగతా3లో




## బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

- 'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'
- "కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది
- అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి
- ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్తిత్వం, గౌరవంపై ఆందోళన లేదు
- అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది

## నువ్వే కావాలి!.. మళ్లీ రావాలి..!!



కోట్లాది మంది మదిలో జగన్

ప్రజాదరణ ఏమాత్రం తగ్గని నాయకుడు

మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో నేతలు

రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు

బెంగుళూరులో క్రికెట్ ఆడి చాటుకున్న అభిమానం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం వైఎస్సార్‌సీపీ నేతలు, జగన్ అభిమానులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లి లోని వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జనం తలరాతలు మార్చే గొప్ప పాలన అందించిన గొప్ప - మిగతా3లో

## శ్రీకాళహస్తిలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం
### బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
శ్రీకాళహస్తిలో గత ఏడు రోజులుగా జీడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బేసిక్ స్కౌట్స్ మాస్టర్ల శిక్షణ శిబిరం ముగిపు కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా చిన్న తనంలో స్కౌట్ విద్యార్థి అని చాలా సార్లు తిరుమలకు స్కౌట్స్ తరపున వెళ్లి శ్రీవారికి సేవలు అందించినట్లు చెప్పారు. స్థానికంగా తన మిత్రుడు రమేష్ సారథ్యంలో సేవాకార్యక్రమాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ చురుగ్గా పాల్గొంటున్నారని ప్రశంసించారు. అలాగే ప్రస్తుతం శిక్షణ పొందిన స్కౌట్ మాస్టర్లు వారి పాఠశాలలోని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కొరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమీషనర్ జి. వెంకటేశ్వర్లు, ఇంచార్జి కార్యదర్శి జి. విజయ్ కుమార్, స్కూల్ గేమ్ జిల్లా కార్యదర్శి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, స్కౌట్ మాస్టర్లు సత్యనారాయణ, మణి, షేక్ అజారుద్దీన్, మహేంద్ర, మణికంత, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించండి : గంధమనేని

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**



చిన్నారి నిండు జీవితానికి రెండుపోలియో చుక్కలు వేయిద్దాం అని ఎస్ఆర్పురం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు అన్నారు. ఆదివారం ఎస్ఆర్పురం మండలం క్షీర సముద్రం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంధ మనేని జయ శంకర్ నాయుడు మాట్లాడుతూ...చిన్నారి జీవితం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ చెంచులక్ష్మి ఆశా వర్కర్ కోటి సెల్వి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండు పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ
### రెస్కో డైరెక్టర్ ఎస్ బసవరాజు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి కేంద్రాల్లో ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వరకు గల పిల్లలకు పోలియో చుక్కలను అందించారు. ఈ సందర్భంగా రాళ్ళబుదుగురు పంచాయతీలో పలు పోలియో సెంటర్లను సందర్శించిన రెస్కో డైరెక్టర్ ఎస్. బసవరాజు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు యూనిట్ ఇన్చార్జ్ ఆర్ఎస్ మనీ, తెదేపా పార్టీ పంచాయతీ అధ్యక్షుడు జయరాజు, బియం కుమార్, వాజీదు, మాజీ సర్పంచ్ చంగారెడ్డి, ఎంఆర్ నారాయణ రాళ్ళబుదుగురు తెలుగుదేశం పార్టీ పంచాయతీ మహిళా అధ్యక్షురాలు రాముమంజు భార్గవి, రమేషు, రామప్ప, చిన్నబయ్య, నారాయణ, శంకరప్ప వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాసరావు

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**



దేశవ్యాప్తంగా పోలియో నిర్మూలన లక్ష్యం గా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్ర మంలో భాగంగా రేణిగుంట పంచాయతీ కార్యాలయం సమీపంలోని పల్స్ పోలియో కేంద్రంలో ఆదివారం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు కేంద్రాన్ని సంద ర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్ల లోపు ప్రతి ఒక్క పిల్లవాడికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందని డీఎస్పీ తెలిపారు.ఒక చిన్న నిర్లక్ష్యం కూడా పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో రేణిగుంట సర్పంచ్ నాగేశం మాట్లా డుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డి.జూలియన్ రాజు పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. టిబి సూపర్వైజర్ సుమశ్రీ లక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది రేవతి, శాంత కుమారి, కళ్యాణి, అంగన్వాడీ హెల్పర్ నిర్మల పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## పేట శివ శంకర్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
వెదురు కుప్పం మండలంలో 30 సంవత్సరాలుగా సర్పంచి ఏకగ్రీవంగా ఎన్నికైన పేట శివ శంకర్ రెడ్డి మృతదేహానికి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, చిత్తూరు జిల్లా ప్రధానకార్యదర్శి రామయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు వైయస్సార్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ బండి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్ఆర్ పురం మండలం పిల్లారి కుప్పం పంచాయతీ ఎల్లంపల్లి గ్రామంలో సాఫ్ట్వేర్ కామసాని నరేంద్రరెడ్డి అతని టీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్రెడ్డి జన్మదిన సందర్భంగా ఎల్లంపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, గ్రామస్తులుతో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కామసాని నరేంద్ర రెడ్డి, నివాసంలో ఎస్ఆర్పురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు చిరు విందు ఏర్పాటు చేశారు. అలాగే ఎస్ఆర్పురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు జ్ఞానేంద్ర రెడ్డి, ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అలాగే ఏఎంపురం పంచాయతీలో సాఫ్ట్వేర్ ఆనంద్ అమృత్ రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. సాయంత్రం పుల్లూరు క్రాస్ రోడ్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కృప లక్ష్మి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గురవారెడ్డి సాఫ్ట్వేర్ నరేంద్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షుడు జ్ఞానేంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మణి, జనార్ధన్ జడ్పిటిసి తనయుడు శేషాద్రి రెడ్డి, రఘు, మెదవాడ వాసు నాయుడు సర్పంచ్ విజయ ఏకాంబరం, మాజీ సర్పంచ్ ముత్తు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో గాలి మురళి నాయుడు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామపంచాయతీలో మొదటి విడత పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు చిన్నపిల్లల జీవితానికి ఐదు సంవత్సరాలలోపు పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారులకు రెండు చుక్కలు వేసిన అనంతరం గాలి మురళి నాయుడు కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజా సేవలో తరిస్తుందని కొనియాడారు. మండల మాజీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు, చిన్నపిల్లలకు రెండు చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అమ్మణమ్మ, సువార్త, కొణతనేరి అంగన్వాడీ టీచర్ గాలి దివ్యభారతి,అరుణ,సంధ్య ఆశా వర్కర్, గాలి సుధాకర్ నాయుడు, వసంతం ప్రకాష్ నాయుడు,గాలి బాలాజి ,తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**



లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్, పీఇఎస్ మెడికల్ కాలేజ్ – హాస్పిటల్తో కలిసి అంగళప రమేశ్వరి ఆలయం, నాటర్ స్ట్రీట్, న్యూపేట్లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వ హించారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థో, పెడియాట్రిక్స్, కార్డియాలజీ విభాగాల్లో 200 మందికి పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్స అవసర మైనవారిని రాష్ట్ర ప్రభుత్వ ఉచిత చికిత్సలకు సిఫార్సు చేశారు. ఈ శిబి రంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మహేశ్, రాష్ట్ర బెస్ట్ క్లబ్ డైరెక్టర్ తిరుమల ప్రకాశ్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు సెంథిల్ కుమార్, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సెల్వం, డైరెక్టర్లు ప్రసాద్, జయరామ నాయుడు, నాయకులు సురేష్, కృష్ణప్ప, మునెప్ప, మునిరత్నం, కృష్ణ, వైద్యులు, పీఆర్వోలు వెంకటేష్, రమణ, పాల్గొన్నారు.

## రామకుప్పం గురుకుల పాఠశాలలో చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ సీనియర్ జట్ల ఎంపిక



**రామకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చిత్తూరు జిల్లా సీనియర్ బాలురు, బాలికల షూటింగ్ బాల్ జట్ల ఎంపిక విజయ వంతంగా జరిగింది. చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేశ్, ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియ జరిగింది. ఎంపికైన విద్యార్థులు 25, 26 తేదీల్లో ప్రకాశం జిల్లా కారేడు జడ్పీ హైస్కూల్లో జరగనున్న రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంలో అసోసియేషన్ సెక్రటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ, జిల్లాస్థాయి ఎంపికలో ఉత్తమంగా పోటీపడిన బాలురు, బాలికలు రాష్ట్ర టోర్నీలో చిత్తూరు జిల్లాకు ఆనందా న్నివ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీలు జబీర్, స్వాతి, మెంబర్లు వేణుగోపాల్, సబితా, సంధ్య, రెడ్డిరామ్, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రిమ్స్ స్పెషల్ స్కూల్ లో అన్నదాన కార్యక్రమం



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం నడింపల్లిలో గల రిమ్స్ వికలాంగుల వసతి గృహం నందు అనగా ఆదివారం మదర్ తెరిసా డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న.విద్యార్థులు, సోషల్ సర్వీస్ అన్నదాత సుఖీభవ అంటూ ధన్యవాదాలు తెలిపిన పిల్లలు, సిబ్బంది.

## సమాజంలో పోలియో లేకుండా చేద్దాం
### మిన్నల్ రవి,భగత్

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
శ్రీకాళహస్తి చిన్నపాటి నిర్లక్ష్యానికి పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడకుండా చిన్నారులను రక్షించి, పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, గాజుల భగత్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది కమ్మ లక్ష్యంతో, చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు తను అధికారంలో ఉన్న ప్రతీసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను.ఇది ఒక సామాజిక ఉద్యమంగా చంద్రబాబు నాయుడు పాలనలో కొనసాగుతుందని, గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనాకాలంలో ఎప్పుడూ కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18వ వార్డు సచివాలయ పరిధిలో పసి పిల్లలకు పోలియో చుక్కలు వేసే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం నుండి ఎల్లుండి వరకు మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి తల్లిదండ్రులు ఎవరూ మిస్ కాకుండా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం మరచిపోవద్దని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాన్ భాష, గాజుల భగత్, నూర్ మహమ్మద్, భరత్, కృష్ణమూర్తి, అంగన్వాడీ టీచర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా వార్షికోత్సవ ఉత్సవాలు



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, డిసెంబర్ 21:**
పెనుమూరు పట్టణంలో సాయిబాబా వార్షికోత్సవాన్ని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ నుండి ఎంఆర్ఓ కార్యాలయం వరకు సాయిబాబా ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. ఊరేగింపులో సాయి బాబా భజనలు, జయజయధ్వానాలతో పట్టణం అంతా భక్తిమయంగా మారింది. ఈ కార్యక్రమాన్ని పరమేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఊరేగింపులో భజన సంఘాలు, సాయి సేవక్ సంఘాల సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పెనుమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పి.రుద్రయ్యనాయుడు హాజరై సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయిబాబా బోధనలు సమాజానికి మార్గదర్శకమని, సాయి సేవాకార్యక్రమాలు ప్రతిఒక్కరికి స్ఫూర్తినివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రయ్య నాయుడు, పరమేశ్వర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. ప్రతి సంవత్సరం పెనుమూరులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుండటం విశేషం.

## నేడు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ – గేమ్స్ మీట్ ప్రారంభోత్సవం.



**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్య విభాగం సారథ్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 28 వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సోమవారం ప్రారంభోత్సవం కావిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి నాయుడు పేర్కొన్నారు. ఆదివారం పాలిటెక్నిక్ కళాశాలలో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. వాలెడిక్టరీ ఫంక్షన్ డిసెంబరు 23న ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనంతపురం జోన్ పరిధిలోగల 10 పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులు హిందూపురం కళాశాలలో అన్ని రకాల గేమ్స్ పోటీలలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు అతిరథ మహారథులు విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వెంకటరమణన్, శ్రీనివాస్, తోటి అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి

## ఎస్సై నవీన్ బాబు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
వెదురుకుప్పం మండలంలో డాక్టర్ వైయస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నేడు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా పెరుమాళ్ళపల్లి గ్రామంలో వాహనదారుల బాధ్యతలు మరియు వాహనం నడుపునప్పుడు పాటించవలసిన నియమ నిబంధనలు, వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ గురించి అవగాహన సదస్సును నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి వెదురుకుప్పం మండలం ఎస్సై నవీన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు వివిధ దశలలో రోడ్డులో ప్రయాణించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నియమ నిబంధన ఉల్లంఘన వలన జరిగేటటువంటి విపత్తులు జరిమానాల గురించి సవివరంగా తెలియజేశారు. కార్యక్రమం కొరకు గ్రామసభను ఏర్పాటు చేయడమైనది. గ్రామ సభలో గ్రామ సర్పంచి బండి శశి ఆనంద రెడ్డి, ఉప సర్పంచి రామకృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి.మంగళ గౌరీ పాల్గొనడం అయినది. విద్యార్థు లందరికీ కూడా వాహనం నడిపేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలు నియమ నిబంధనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్స్ డాక్టర్ డీ లావణ్య కుమారి, డాక్టర్ వి.నాగేశ్వరరావు పాల్గొనారు. నేడు జరుపబడిన పోలియో ర్యాలీ మరియు పోలీసువారు తెలియపరిచిన సూచనలకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తపరిచారు. చివరగా వెదురు కుప్పం ఎస్సై నవీన్ బాబును ప్రభుత్వడిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్ తరపున సాలువతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం పోలీస్ కానిస్టేబుల్ కళ్యాణ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్న కార్యక్రమం జయప్రదం చేశారు.

# పల్స్ పోలియో విజయవంతం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 21:**
దేశవ్యాప్తంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం మండలంలో విజయవంతం అయ్యింది, మండల వ్యాప్తంగా ఐదు మార్గాలు ఏర్పాటు చేసి 4948 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారి మోనా తెలిపారు. 98 శాతం పల్స్ పోలియో విజయవంతం అయ్యిందని తక్కిన పిల్లలకు మూడు రోజులపాటు ఇంటింటికి వెళ్లి కార్యక్రమంలో భాగస్వాములు చేస్తామని ఆమె తెలిపారు.శక్తి క్షేత్రం బోయకొండ తో పాటు బస్టాండు జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో చిన్నారులకు పోలియో చుక్కల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. విజయవంతంగా ముగిసినందుకు ఆశా కార్యకర్తలను అభినందించారు.

# బోయకొండపై పెరిగిన భక్తుల రద్దీ

## ప్రారంభమైన ఆన్లైన్ సేవలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 21:**
క్షేత్రం బోయకొండపై భక్తుల రెడ్డి పెరిగింది ఇకపై పలు రకాల టికెట్లు ప్రసాదాలు ఆన్లైన్లో ఉంచుతున్నట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆదివారం రాష్ట్రంతో పాటు కర్ణాటక తమిళనాడులో నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయాన్నే అమ్మవారికి ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ రావించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్యూ లైన్ లన్నీ భక్తులతో నిండిపోయాయి క్యూలైన్లు వివిధ ప్రాంతాలలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం పర్యటించి వసతులు సమకూర్చారు రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇకపై ఆన్లైన్‌లో దర్శన టికెట్లు భక్తులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# మున్సిపాలిటీ 18వ వార్డులో

## పోలియో డ్రాప్స్ కార్యక్రమం విజయవంతం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 21:**
మున్సిపాలిటీ 18వవార్డులో నిర్వహించిన పోలియో డ్రాప్స్ కార్యక్రమం విజయవంత మైంది. నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, ఏఎన్ ఎం టాటా సమస్య సభ్యులు పాల్గొని, పిల్లలకు డ్రాప్స్ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి పిల్లాడికి పోలియో డ్రాప్స్ అందించడంతో పేరుకున్న ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతా ల్లో విస్తృతంగా జరుగుతోంది. స్థానికులు ఈ కార్యక్రమాన్ని స్వాగతించారు.

# సిరి కళాక్షేత్రం ఆధ్వర్యంలో హస్తకళా ప్రదర్శన









**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్21:**
చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో కుప్పం పట్టణం హెచ్‌పి రోడ్‌లోని సిరి కళాక్షేత్రం ఆధ్వర్యంలో హస్తకళా నైపుణ్య ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిరి కళాక్షేత్రం వ్యవస్థాపకులు సునీత మహేష్ నిర్వహించారు. సాంప్రదాయ హస్తకళ వృత్తుల్లో మట్టి గృహోపకరణాలు వంటి నైపుణ్యాలను ప్రదర్శించారు. భారతదేశంలో 4000 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ హస్తకళలు తేలికైన పనిముట్లతో హస్తకళ నైపుణ్యం, సృజనాత్మకతపై ఆధారపడతాయని, దేశ వ్యాప్తంగా 7 మిలియన్ల మందికి పైగా ఉపాధి అందించి, మహిళలకు 56 శాతం పైగా అవకాశాలు సృష్టిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. సాంప్రదాయ కళలను సంరక్షిస్తూ, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. చిత్తూరు, విజయవాడ ప్రాంతాల్లో ఆదాయ మార్గాలుగా మారిన ఈ వృత్తులకు అనధికారిక శిక్షణలతో పాటు టెక్స్‌టైల్స్‌శాఖ ఆధ్వర్యంలో సంస్థాగత విధానాలపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు తయారు చేసిన పలు రకాల వస్తు వాళ్లను ప్రదర్శనలో ఉంచి, విక్రయాలను సైతం చేపట్టారు. ఈ వస్తువులను ప్రజలు కొనడం వల్ల సాంప్రదాయ కలలకు దోహదం చేసినవారు అవుతారని, కావున ప్రతి ఒక్కరూ సాంప్రదాయ వస్తువుల కొనుగోలుకు ముందుకు రావాలని కోరారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో చుక్కలు.

## బీజేపీ ఇన్‌చార్జ్ - రెస్కో డైరెక్టర్, తులసీనాథ్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
కమతమూరు మున్సిపాలిటీలో పోలింగ్ బూత్‌లను పోలియో చుక్కల కేంద్రాలుగా, పిల్లలకు పోలియో డ్రాప్‌లు వేయడం జరిగింది. ఆదివారం రోజు 199వ పోలింగ్ బూత్‌లో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. వార్డు నంబర్-4 బీజేపీ ఇన్‌చార్జ్ తులసీనాథ్ పాల్గొని, పిల్లలకు మొదటి చుక్కలు వేశారు. స్థానికులు, మున్సిపల్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది. సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా పిల్లలకు చుక్కలు వేయబడ్డాయి. తులసీనాథ్ మాట్లాడుతూ,"పోలింగ్ బూత్‌లను ఆరోగ్య కేంద్రాలుగా మార్చడం ద్వారా పోలియో రహిత గ్రామం నిర్మాణంలో అందరూ పాల్గొనాలి. బీజేపీ ఎప్పటికీ ఆరోగ్యం, విద్యలో ముందుండుతుంది" అని పేర్కొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి


## వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీ నందు వేడుకలు నిర్వహించి రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జై కేతనం ఎగురవేయాలని ఈ సందర్భంగా నాయకులు అన్నారు పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించగా మరికొన్ని చోట్ల దేవాలయాలలో విశేష పూజలు నిర్వహించారు, రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించారు, ఆయా కార్యక్రమాలలో పంచాయతీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. మండల వైసీపీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి, వైసిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి సభ్యుడు దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు, రాష్ట్ర వైసిపి విద్యార్థి సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, ఆయా పంచాయతీలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జల హారతిలో పాల్గొన్న

## ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ గజేంద్ర



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
వీకోట మండలం గోనుమాకనపల్లి గ్రామపంచాయతీలోని చెరువులు కృష్ణానది జలాలతో నిండిన సందర్భంగా, ఆ చెరువు ఆయకట్టు రైతులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ గజేంద్ర పాల్గొని రైతులతో కలిసి ఘనంగా పూజారి కార్యక్రమాలు నిర్వహించి జలహారతి ఇచ్చినారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతోనే ఇంతటి బృహత్తర కార్యక్రమం విజయవంత మైందని ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఇలాంటి సీజన్లో అన్ని చెరువులో ఉండడం ఇదే ప్రప్రదమమని అందరూ హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర వేర్ హౌసింగ్ డైరెక్టర్ రంగనాథ్ వీకోట మండల తెదేపా అధ్యక్షుడు రాంబాబు, హరినాథ్ రెడ్డి, చౌడప్ప, నేతాజీ, ఈశ్వర్ గౌడ్, ధీరజ్, కేశవ, చంద్రారెడ్డి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండలంలో పల్స్ పోలియో విజయవంతం.

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
వీ.కోట మండలంలోని 18 గ్రామపంచాయతీలు అందులోని ప్రతి పాఠశాల అంగన్వాడీ కేంద్రాలు మరియు ముఖ్యమైన కూడలిలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో శిబిరాలకు విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి ఐదు సంవత్సరాలలోపు ఉన్న పసిబిడ్డలను తల్లిదండ్రులు తీసుకువచ్చి పల్స్ పోలియో చుక్కలు వేయించుకున్నారు.ద

# చెక్కునత్తంలో పల్స్ పోలియో కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీలో నిండు జీవితానికి రెండు చుక్కలు (పల్స్ పోలియో) కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదటి మహిళా కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. మండల యువత అధ్యక్షులు కనకరాజు, స్థానిక పార్టీ అధ్యక్షులు బీరప్ప, కో-యూనిట్ ఇంచార్జి మునిరత్నం, బూత్ ఇంచార్జిలు వినోద్, బాలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలకు మందులు పంపిణీ చేస్తూ, ఆరోగ్యానికి ప్రాముఖ్యత కల్పించాలని అందరూ పిలుపునిచ్చారు.

# నిండు ప్రాణానికి రెండు చుక్కలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21:**
కుప్పం మండలం గోనుగూరు పంచాయ తీలో పల్స్ పోలియో చుక్కలు 0-5 సంవ త్సరాల లోపు వయసు గలా పిల్లలకి వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఐటీడీపీ ప్రధానకార్యదర్శి పవన్ కుమార్, కో యూనిట్ రమేష్, మాజి అధ్యక్షుడు వెంకటరమణ,పార్టీ అధ్యక్షుడు కార్తిక్, ఐటీడీపి వినోద్, ప్రభుత్వ వైద్య బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుండ్ల కండ్రిగలో ఘనంగా

## వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



**ఏర్పేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 21**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతలో ఘనంగా జరుపుకుంటున్నారు. ఆ వేడుకలలో భాగంగా ఏర్పేడు మండలం గుండ్ల కండ్రిగ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బైరిపోగుల అనిల్ కుమార్ తన మిత్ర బృందంతో కలిసి కేక్ కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనను స్మరింపజేసే విధంగా సాగిందని పేర్కొన్నారు. ప్రతి పేదవాని గుండెల్లో ఒక కుటుంబ సభ్యుడిలా భరోసా కల్పించిన నాయకుడిగా జగన్ నిలిచారని ప్రశంసించారు. రానున్న రోజుల్లో మళ్లీ అలాంటి సుపరిపాలన వస్తుందని, అప్పుడు ప్రతి పేదవాడు సంతోషంగా, హాయిగా జీవిస్తాడని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజా, హేమలత, యుగేష్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు హాజరయ్యారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143